



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 283 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 19 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 283 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 19 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## చంద్రబాబు.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?

- కుమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం ?
- వైయస్ఆర్‌సీపీలోని కమ్మవారిని చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారు
- వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఆగ్రహం
- సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు
- రెడ్‌బుక్ రాజ్యాంగం? మాత్రమే నడుస్తోంది
- అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు
- కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు
- రెంటపాళ్ల ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావును అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజు పీఎస్‌కు తీసుకెళ్లారు
- టీడీపీకి అనుకూల ఫలితలు రావడంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారు




**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబు.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?, కుమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం అంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలదీశారు. వైయస్ఆర్‌సీపీలోని కమ్మవారిని చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుకి ఊడిగం చేయడానికి సిద్ధంగా లేడనే దేవినేని అవినాష్‌ను వేధిస్తున్నారని, ఏం పాపం చేశాడని వల్లభనేని వంశీని జైల్లో పెట్టి వేధిస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు శాడిజానికి వల్లభనేని వంశీ బాధపడుతున్నాడని,

వివరాలు 2లో..

## పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఇద్దరి మృతి

- ఏటుకూరు వద్ద కాన్వాయ్ ఢీకొని వృద్ధుడు సింగయ్య మరణం
- సత్తెనపల్లిలో తోపులాటలో ఊపిరాడక జయవర్ధన్ రెడ్డి మృతి



వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటనలో తీవ్ర విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పర్యటనలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, ఈ ఉదయం జగన్ కాన్వాయ్‌లోని ఓ వాహనం ఏటుకూరు బైపాస్ వద్ద సింగయ్య అనే వృద్ధుడిని ఢీకొట్టింది.

వివరాలు 2లో..

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్
- రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని పాశ్వాన్ హామీ
- 'యువగళం' పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్



**పెన్ పవర్ డెస్క్:** పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్ల తోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే, పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని లోకేశ్ కోరారు.

వివరాలు 2లో..

## చంద్రబాబుకు భయం పుట్టాలి: కార్యకర్తలకు చెవిరెడ్డి వాయిస్ మెసేజ్



- ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి అరెస్ట్
- శ్రీలంకకు వెళుతుండగా బెంగళూరులో అరెస్ట్
- జగన్ వెంట నడిచేవారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్న చెవిరెడ్డి
- సంబంధం లేని కేసులో తనను ఇరికించారని మండిపాటు
- పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని శ్రేణులకు పిలుపు

వివరాలు 2లో..

## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి.. బాంబుల మోతకు ఆగిన గుండె!



- ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ వాతావరణంలో జగిత్యాల వాసి మృతి
- ఉపాధి కోసం రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్ వెళ్లిన రవీందర్
- బాంబు దాడుల శబ్దాలకు గుండెపోటుతో మరణించినట్లు సమాచారం
- మృతదేహం తరలింపుపై కుటుంబ సభ్యుల ఆందోళన
- ప్రభుత్వం ఆదుకోవాలని రవీందర్ భార్య విజ్ఞప్తి

వివరాలు 2లో..

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

- ఏఐ రూపొందించిన కంటెంట్‌కు వాటర్‌మార్క్ ఉండాలని సూచన
- ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన
- పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి
- భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ



**పెన్ పవర్ డెస్క్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిజ్ఞానం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, ముఖ్యంగా డీప్‌ఫేక్‌ల వ్యాప్తిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆల్‌బెర్టాలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ ద్వారా రూపొందించే

వివరాలు 2లో..

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు...

### రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి

- తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల
- ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య
- ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడతారా అని ప్రశ్న

**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం

వివరాలు 2లో..




## కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం, జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

- జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడి మృతిపై మంత్రి గొట్టిపాటి ఆగ్రహం
- వైసీపీ నేతల నిర్లక్ష్యం వల్లే సింగయ్య మరణించారని ఆరోపణ
- "వై నాట్ 175" వ్యాఖ్యలతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శ
- జగన్ పరామర్శలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని గొట్టిపాటి వ్యాఖ్య
- జగన్ మోసపు మాటలను ప్రజలు నమ్మరని మంత్రి స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలిపై రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. జగన్ స్వార్థ రాజకీయాల కారణంగా అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు పర్యటనలో జగన్ కాన్వాయ్‌లోని

వివరాలు 2లో..

## ఇజ్రాయెల్ శిక్ష అనుభవించాల్సిందే.. ఇరాన్ ఎప్పటికీ లొంగదు

- ఇజ్రాయెల్ దాడి చేసి పెద్ద తప్పు చేసిందన్న ఇరాన్ సుప్రీం లీడర్
- ఇజ్రాయెల్‌కు శిక్ష తప్పదని అయతొల్లా అలీ ఖమేనీ స్పష్టం
- ట్రంప్ తరహా బెదిరింపులకు ఇరాన్ లొంగిపోదని వెల్లడి
- అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే భారీ మూల్యం తప్పదని హెచ్చరిక

వివరాలు 2లో..



## వాహనదారులకు తీపికబురు.. కేంద్రం కీలక ప్రకటన!

- కేంద్రం నుంచి ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ ప్రకటన
- ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుంచి అమలు
- వార్షిక పాస్ ధర రూ.3000గా ఖరారు
- ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు
- కార్లు, జీపులు, వ్యాన్ల వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు వర్తింపు
- త్వరలో యాక్టివేషన్ లింక్ అందుబాటులోకి

**పెన్ పవర్ డెస్క్:** జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఫాస్టాగ్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా వార్షిక పాస్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ముఖ్యంగా తరచూ జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

### కేవలం రూ. 3వేలకే ఫాస్టాగ్ వార్షిక పాస్

ఈ నూతన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పొలిటికల్ "గేమ్" ఛేంజర్

పోలవరం ప్రాజెక్టు ఇంత వరకూ పూర్తి కాలేదు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాగా ప్రకటించింది. అయితే 2014లో ఏర్పాటయిన తెలుగుదేశం ప్రభుత్వం కానీ, 2019 లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం కానీ పూర్తి చేయలేకపోయింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేసి సాగునీరు అందిస్తామని చెబుతుంది. అయితే పోలవరం పూర్తికాకముందే ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంట పుట్టిస్తుంది. పోలవరమే పూర్తిచేయలేని ప్రభుత్వాలు ఈ బనక చర్ల ప్రాజెక్టును ఏ మేరకు పూర్తి చేస్తాయన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**ఎనభై వేల కోట్ల రూపాయలు...**

బనకచర్ల ప్రాజెక్టు అంచనా వ్యయమే ఎనభై వేల కోట్ల రూపాయలు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పట్లో సహకరించే పరిస్థితి లేదు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టుతో పాటు అమరావతి రాజధాని నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేయాలి. ఇటువంటి పరిస్థితుల్లో బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు చెబుతున్నప్పటికీ, రాయలసీమకు గోదావరి నీటిని తరలించేందుకు అంటున్నప్పటికీ ఆచరణలో ఎంత వరకూ సాధ్యమన్న కామెంట్స్ ఆంధ్రప్రదేశ్ లోనే వినిపిస్తున్నాయి. ఎనభై వేల కోట్ల రూపాయల నిధుల సేకరణతో పాటు భూములను రైతుల నుంచి సేకరించడం కూడా ప్రస్తుత ప్రభుత్వానికి బనకచర్లప్రాజెక్టు విషయంలో సవాల్ గా మారనుంది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు...**

బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వాలంటూ ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, సీఆర్ పాటిల్‌కు అనేకసార్లు వినతి చేశారు కూడా. ఈ క్రమంలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తొలి అడుగుపడింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనాల కమిటీ మంగళవారం సమావేశమయింది.పర్యావరణ అనుమతులపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రొఫెసర్ చక్రపాణి నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు అయ్యింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ఈ కమిటీ సమావేశమైంది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని కమిటీ అంచనా వేయనుంది. తర్వాత కేంద్ర ప్రభుత్వానికి బనకచర్ల ప్రాజెక్టుపై నివేదిక సమర్పించనురి.

**తెలంగాణ అభ్యంతరాలు...**

అయితే బనకచర్ల ప్రాజెక్ట్‌ను అనుమతించకూడదని, రిజెక్ట్ చేయాలంటూ తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి ఈఏసీకి లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని తెలిపారు. గోదావరి నీటిని కృష్ణలో కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల తెలంగాణ హక్కులను హరించినట్లు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతుంది. మరొక వైపు ప్రస్తుతమున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విపక్షమైన బీఆర్ఎస్ నుంచి కూడా వత్తిడిపెరుగుతంది. ఈ నేపథ్యంలో నేడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలవరమే పూర్తి కాకుంటే... బనకచర్లపై ఈ రగడ ఏందని ఏపీ నేతలు అంటున్నప్పటికీ మొత్తం మీద బనకచర్ల పొలిటికల్ గేమ్ ఛేంజర్ గా మారిందనే చెప్పాలి.ది

## వాహనదారులకు తీపికబురు..
## కేంద్రం కీలక ప్రకటన!

- మొదటి పేజీ తరువాయి

తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. ఈ వార్షిక పాస్ పొందాలనుకునేవారు రూ.3000 చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ పాస్ యాక్టివేట్ చేసుకున్న నాటి నుంచి ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండింటిలో ఏది ముందుగా పూర్తయితే, అప్పటితో పాస్ గడువు ముగుస్తుంది. ప్రస్తుతం ఈ సౌకర్యం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర (నాన్-కమర్షియల్) వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని గడ్కరీ తన పోస్ట్‌లో వివరించారు.

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జాతీయ రహదారులపై ఈ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. పాస్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి త్వరలోనే ఒక ప్రత్యేక లింక్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఈ లింక్ 'రాజ్‌మార్గ్' యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ (భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ), ఎంఓఆర్‌టీహెచ్ (రహదారి రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ) అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.నాప్రయాణికుల నుంచి చాలాకాలంగా వస్తున్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు గడ్కరీ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల టోల్‌ప్లాజాల వద్ద రద్దీ తగ్గడమే కాకుండా టోల్ రుసుముకు సంబంధించిన వివాదాలు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. లక్షలాది మంది ప్రైవేటు వాహన యజమానులకు ఇది మరింత సౌకర్యవంతమైన, సులభతరమైన ప్రయాణ అనుభూతిని అందిస్తుందని మంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి..
## బాంబుల మోతకు ఆగిన గుండె!

ఉపాధి కోసం సుదూర దేశం వెళ్లిన తెలంగాణ వాసి... ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అకాల మరణం చెందాడు. జగిత్యాల జిల్లాకు చెందిన రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్ వెళ్లాడు.పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న భీకర బాంబు దాడుల శబ్దాలకు రవీందర్ తీవ్ర ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఇక, ఈ వార్త విన్నప్పటి నుంచి ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి కుటుంబాన్ని పోషించుకోవడానికి వెళ్లిన వ్యక్తి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారిని తీవ్రంగా కలచివేసింది.యుద్ధ పరిస్థితుల కారణంగా ఇజ్రాయెల్‌కు విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రవీందర్ మృతదేహాన్ని స్వదేశానికి ఎలా తీసుకురావాలనే విషయంపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం చొరవ తీసుకుని తన భర్త మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలని రవీందర్ భార్య కన్నీటిపర్యంతమవుతూ వేడుకుంటున్నారు. అంతేకాకుండా తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కూడా ఆమె ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. విదేశాల్లో ఉన్న తమ వారి భద్రత గురించి తోటి వలస కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి రవీందర్ కుటుంబానికి అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- మొదటి పేజీ తరువాయి

కొడాలి నాని ఏం పాపం చేశాడని కేసు పెట్టారని నిలదీశారు. ఏంపాపం చేశాడని.. మా పార్టీ నేత తలశిల రఘురాంపై 3 కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏం పాపం చేసిందని.. కృష్ణవేణిని మహిళ అని కూడా చూడకుండా వేధించారు. ఏం పాపం చేశాడని.. ఇంటూరి రవిపై కేసులు పెట్టి వేధించాంటూ ధ్వజమెత్తారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పోలీసుల వేధింపుల తాళలేక ఆత్మహత్య చేసుకున్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్త, గ్రామ ఉప సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించి, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

**వైయస్ జగన్ ఏమన్నారంటే..**

వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనం

ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది పూర్తిగా పక్కకు పోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్న నిదర్శనం.. ఈ రోజు నా పక్కనే ఉన్న వెంకటేశ్వర్లు అన్న. వెంకటేశ్వర్లు కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉప సర్పంచ్. ఈరోజు ఎలాంటి దారుణమైన పరిస్థితుల్లో ఈరోజు అన్న ఇక్కడ నిల్చొని ఉన్నాడు? ఎలాంటి దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయనడానికి నిదర్శనం ఈరోజు ఈ కార్యక్రమం.సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల అనే గ్రామం.. కోర్లకుంట వెంకటేశ్వర్లు అన్న ఈ గ్రామంలో మా పార్టీకి సంబంధించిన నాయకుడు. తన కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉప సర్పంచ్. పోలింగ్ మొట్ట మొదటి రోజు నుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో తెలుగుదేశం పార్టీ ఏ రకంగా ప్రవర్తించింది అన్నదానికి నిదర్శనం ఈరోజు ఈ గ్రామంలో కనిపిస్తుంది.

**అనుకూలమైన అధికారులకు పోస్టింగు**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూటమి నేతలు తమకు అనుకూలమైన అధికారులందరికీ పోస్టింగులు ఇప్పించుకున్నారు. ఇక్కడున్న పోలింగ్ సమయంలో ఐజీ, ఎస్పీలు, సీఐలు అందరూ కూడా తెలుగుదేశం పార్టీని, కూటమిని గెలిపించడం కోసం ఎలాంటి అన్యాయాలు చేశారన్న సంగతి ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు. ఆవాళ్టి నుంచి పరిస్థితి గమనిస్తే 2024 జూన్ 4వ తేదీన అంటే కౌంటింగ్ రోజునే అల్లర్లు చేస్తాడు అని చెప్పి తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి వాళ్ల తప్పుడు ఆరోపణల నేపథ్యంలో పోలీసులు.. నాగమల్లేశ్వరరావును స్టేషన్ కు తీసుకుని పోయారు.

**టీడీపీకి ఫలితాలు అనుకులంగా వచ్చిన మరుక్షణమే**

నాగమల్లేశ్వరరావును స్టేషన్లో ఉంచారు. ఫలితాలు టీడీపీకి అనుకూలంగా వచ్చిన మరుక్షణమే నాగమల్లేశ్వరరావును సెల్ లో వేశారు. టీడీపీకి అనుకూలంగా ఫలితాలు రావడం మొదలయ్యాక ఈ గ్రామంలో నాగమల్లేశ్వరరావు ఇంటిపై అంటే వెంకటేశ్వర్లు అన్న ఇంటిపై తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు రాళ్లు విసిరారు. నాగమల్లేశ్వరరావును స్టేషన్లో ఉంచి, ఊర్లోకి వెళ్లడానికి వీల్లేదని, ఊరు విడిచిపెట్టి పోవాలని, లేకపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సాక్షాత్తూ సీఐ రాజేషే చెప్పాడు. రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాదు.. కాల్చి చంపుతామని కూడా సాక్షాత్తూ సీఐ రాజేష్ అనే వ్యక్తి బెదిరించడం కూడా జరిగింది. ఆశ్చర్యం ఏమిటంటే జూన్ 4వ తేదీన కౌంటింగ్ మొదలైతే.. జూన్ 5వ తారీఖు రాత్రి దాకా నాగమల్లేశ్వరరావును స్టేషన్లోనే ఉంచుకున్నారు. అవమానించారు. బెదిరించారు. ఆయన మీద చెయ్యకూడని నేరాలన్నీ కూడా చేశారు. 5వ తేదీ రాత్రి తనను విడిచిపెట్టారు. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లాడు. ఈ సీఐ, ఈ పోలీసులు వీళ్లు బెదిరించిన తీరు, అవమానించిన తీరు.. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లి వాళ్ల నాన్నకు ఫోన్ చేశాడు. పోలీసులు ఏరకంగా అవమానించారు, ఏరకంగా బెదిరించారు, ఏ రకంగా కొట్టారు.. ఇటువంటి విషయాలన్నీ వాళ్ల నాన్నకు చివరి సారిగా ఫోన్లో చెప్పి ఆత్మహత్య చేసుకునే కార్యక్రమానికి తాను వెళ్లిపోయాడు. వెంటనే తన కొడుకు నాగమల్లేశ్వరరావును కాపాడుకునేందుకు వెంకటేశ్వర్లు అన్న హుటాహుటిన గుంటూరుకు వెళ్లి కొడుకును హాస్పిటల్లో చేర్పించాడు. ఆ ట్రీట్మెంట్ జరుగుతుండగా జూన్ 9న నాగమల్లేశ్వరరావు ప్రాణాలు విడిచాడు.

**బాధ్యులెవరు బాబూ?**

నాగమల్లేశ్వరరావుకు భార్య, ఒక కూతురు ఉంది. ఆ కూతురు కూడా చిన్న పాప. ఇప్పుడు ఆ భార్యకు, కూతురుకు ఏం సమాధానం చెబుతారు చంద్రబాబూ అని అడుగుతున్నా. మీ పాలనలో దగ్గరుండి కేవలం మీ పార్టీకి అనుకూలంగా లేరు అన్న ఒకే ఒక్క కారణంతో కుల ప్రస్తావన తీసుకొచ్చి అవమానించి, బెదిరించి, తిట్టి, కొట్టి ఒక మనిషి చావుకు కారణం అయ్యారు. ఏడాది అయిపోయింది. ఈ మొత్తం కుటుంబం ఇవాళ్టికి కూడా శోకంలోనే ఉంది. దీనికి బాధ్యులెవరు? . వీరి ఇంటిపై రాళ్లు విసిరి, దాడి చేసిన వారి మీద ఎంత మందిని అరెస్టు చేశారు? ఎంత మంది మీద కేసులు పెట్టారు? ఎంత మందికి శిక్ష విధించారు అని అడుగుతున్నా. కనీసం ఇంతగా వేధించి చంపిన ఆ సీఐ మీద ఎలాంటి యాక్షన్ తీసుకున్నారు అని చంద్రబాబును గట్టిగా నిలదీస్తూ ప్రశ్నిస్తున్నా. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ రెడ్ బుక్ రాజ్యాంగంలో చివరికి వెంకటేశ్వర్లు అన్న ప్రైవేటు కంప్లయింట్ ఇచ్చినా కూడా పట్టించుకునే పరిస్థితి ఈ రెడ్ బుక్ రాజ్యాంగంలో ఎక్కడా లేదు.

## చంద్రబాబుకు భయం పుట్టాలి: కార్యకర్తలకు చెవిరెడ్డి వాయిస్ మెసేజ్

ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. బెంగళూరు నుంచి శ్రీలంకకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని, సిట్ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం నిన్న రాత్రి ఆయన్ను అరెస్టు చేసి విజయవాడకు తరలించారు.ఈ అరెస్టు నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఒక వాయిస్ మెసేజ్‌ను పంపించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసని, వైసీపీ అధినేత వెంట నడిచే వారిపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. "ఎన్ని కేసులు పెట్టినా తట్టుకుని నిలబడతాను. మీ అందరి ఆశీస్సులు నాకు ఉన్నాయి" అని చెప్పారు.

"పార్టీ కార్యక్రమాలు ఇప్పుడు ఊపందుకున్నాయి. వాటిని విజయవంతం చేయాలి. జగన్ అన్నకు మనం ఒక సైన్యంలా నిలబడాలి. ఆయన అడుగుజాడల్లో నడవాలి" అని చెవిరెడ్డి పిలుపునిచ్చారు. "చంద్రబాబు నాయుడు నన్ను జైలుకు పంపుతాడనే ప్రచారం జరుగుతోంది. ఏ సంబంధం లేని నన్ను ఈ కేసులో ఇరికించారు. వారు ఏం చేసినా మనం జగన్ అన్న సైనికులం, గట్టిగా నిలబడతాం. చంద్రబాబుకు భయం పుట్టేలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి, పార్టీ కోసం నిత్యం పనిచేయాలి" అని ఆయన కార్యకర్తలను ఉత్తేజపరిచారు. తాను బయటకు వచ్చాక మళ్లీ మాట్లాడతానని, తాను, తన కుటుంబ సభ్యులు జగన్‌కు సైనికులమని, ప్రతి ఒక్కరూ వెనకడుగు వేయకుండా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని చెవిరెడ్డి కోరారు.

## ఇజ్రాయెల్ శిక్ష అనుభవించాల్సిందే..
# ఇరాన్ ఎప్పటికీ లొంగదు

తమ దేశంపై దాడి చేసి ఇజ్రాయెల్ పెను తప్పిదానికి ఒడిగట్టిందని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఆయన వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదని ఆయన స్పష్టం చేశారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలను గుర్తు చేస్తూ, ఇటువంటి బెదిరింపులకు ఇరాన్ లొంగేది లేదని ఖమేనీ తేల్చి చెప్పారు. ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి ఈ విషయం సుస్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఒకవేళ అమెరికా సైన్యం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుంటే, అమెరికా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఇరాన్ ఎన్నటికీ తలవంచదని ఆయన పునరుద్ఘాటించారు.

ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో అమెరికా జోక్యం చేసుకుంటే, అది పశ్చిమాసియా ప్రాంతంలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి హెచ్చరించారు. ప్రస్తుత ఘర్షణలపై తొలిసారిగా స్పందించిన ఆయన, తమ దేశంపై జరిగిన దాడులకు ధీటుగా బదులిస్తామని స్పష్టం చేశారు.గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో తమకు తెలుసని, ఆయన సురక్షితంగానే ఉన్నారని, అయితే ప్రస్తుతానికి ఆయన్ను అంతమొందించాలనే ఉద్దేశం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు.

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు...

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు.

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

- మొదటి పేజీ తరువాయి

కంటెంట్‌కు తప్పనిసరిగా వాటర్‌మార్కింగ్ ఉండాలని లేదా అది ఏఐ సృష్టించినదనే స్పష్టమైన ప్రకటన ఉండాలని అభిప్రాయపడ్డారు.సమాజంపై ఏఐ చూపిస్తున్న ప్రభావం గురించి ప్రస్తావిస్తూ, ఈ సాంకేతికతకు సంబంధించిన సమస్యలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా సమగ్రమైన పాలనా వ్యవస్థ అవసరమని ప్రధాని మోదీ సూచించారు. ప్రస్తుత యుగం ఏఐదే అయినప్పటికీ, సాంకేతికతతో కూడిన వ్యవస్థలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన నొక్కిచెప్పారు. డీప్‌ఫేక్ కంటెంట్ వల్ల తలెత్తే ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటు ధరల్లో, నమ్మకమైన, స్థిరమైన సాంకేతిక వ్యవస్థలను అందించడమే భారత్ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు ప్రయోజనం చేకూర్చినప్పుడే దానికి నిజమైన విలువ ఉంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఏ దేశాన్ని కూడా వెనుకబడనివ్వకూడదని ఆయన అన్నారు. భారత్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేసిందని, తద్వారా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా సామాన్య ప్రజలను కూడా శక్తివంతం చేసిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సమగ్రమైన, సామర్థ్యవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ వ్యవస్థ ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

## పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఇద్దరి మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఘటనలో, సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జగన్ రాక సందర్భంగా ఏర్పడిన జనసందోహం, తోపులాటలో వైసీపీ కార్యకర్త జయవర్ధన్ రెడ్డి (ఆటోమొబైల్ షాపు నిర్వాహకుడు) ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- మొదటి పేజీ తరువాయి

దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి తాను ఏపీకి వస్తున్నట్లు తెలిపారు. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నానని పాశ్వాన్ చెప్పారు.

లోకేశ్‌ను కూడా ఆహ్వానించిన మంత్రి పాశ్వాన్.. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దామన్నారు. అన్నదాతలకు మేలు చేసేందుకు మోదీజీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. 'యువగళం' పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేశ్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

## కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం, జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

- మొదటి పేజీ తరువాయి

వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మరణించడం, గతంలో ఒక కార్యకర్త ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలను ప్రస్తావిస్తూ బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

**లాల్‌పురం ఘటనపై ఆగ్రహం**

పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్‌పురం వద్ద జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొనడంతో సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందడం పట్ల మంత్రి గొట్టిపాటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారమే సింగయ్య మరణానికి కారణమని ఆరోపించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించకుండా రోడ్డు పక్కనే వదిలేశారని, కనీస మానవత్వం కూడా చూపలేదని మండిపడ్డారు.

స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందని, వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే సింగయ్య ప్రాణాలతో ఉండేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతికి జగన్మోహన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

**ఓటు బ్యాంక్ రాజకీయాలపై విమర్శ**

సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు, ఆయన కుటుంబం అనాథలుగా మారడానికి కూడా జగన్మోహన్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలే కారణమని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. "ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని 'వై నాట్ 175' అంటూ జగన్ నమ్మబలకడం వల్లే వేలాది మంది అమాయక కార్యకర్తలు బెట్టింగ్‌లు కాసి ఆర్థికంగా చితికిపోయారు. అప్పుల బాధ, ఒత్తిడి తట్టుకోలేక నాగమల్లేశ్వరరావు లాంటి ఎందరో ఆత్మహత్యలకు పాల్పడ్డారు" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన ఏడాది తర్వాత ఇప్పుడు పరామర్శల పేరుతో జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని గొట్టిపాటి దుయ్యబట్టారు. ఇవి కేవలం సానుభూతి కోసం చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలని ఆయన స్పష్టం చేశారు. "అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని జగన్‌కు ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయా?" అని ఎద్దేవా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సాయం చేయని జగన్, కేవలం రాజకీయ అవసరాల కోసం వారిని పావులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు.గతంలోనూ ఇదే విధంగా పరామర్శలు, "ఒక్క ఛాన్స్ ఇవ్వండి" అంటూ ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని, ప్రజల్ని నిండా ముంచేశారని మంత్రి గుర్తు చేశారు. జగన్ మోసపు మాటలను మరోసారి నమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని గొట్టిపాటి తేల్చిచెప్పారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికే జగన్ ఇలాంటి డ్రామాలాడుతున్నారని, ఆయన చేస్తున్నవన్నీ మోసపూరిత పరామర్శలు, వాగ్దానాలేనని, జగన్ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

## యోగా కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్




**తిరుపతి/పెన్ పవర్/జూన్ 18 :** జూన్ 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తారక రామ స్టేడియం నందు ఏర్పాట్లను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ పర్యాటక శాఖ ఆర్డి రమణ ప్రసాద్‌తో కలిసి పర్యవేక్షిస్తూ .. జూన్ 21వ తేదీన తారకరామా స్టేడియం నందు సుమారు 10 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాటులను పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా పునరుద్ధరణ

**- టిటిడి ఈవో జె.శ్యామల రావు**



**తిరుపతి పెన్ పవర్ జూన్ 18 :** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలతో అలిపిరి టోల్ ప్లాజాను పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు తెలిపారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అలిపిరి చెక్ పాయింట్ పునరుద్ధరణ, భద్రత పెంపుపై టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో బుధవారం సమీక్ష నిర్వహించారు. ముందుగా అలిపిరి టోల్ ప్లాజా వద్ద ఆధునిక సౌకర్యాలు, పటిష్ట భద్రత తదితర అంశాలపై జిఎంఆర్ గ్రూప్‌కు చెందిన రాక్సా సంస్థ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భక్తుల చెకింగ్, లగేజీ స్కానింగ్ కి ప్రస్తుతం తీసుకుంటున్న సమయం, దాని వల్ల వస్తున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వేగంగా వాహనాలు, లగేజీ స్కానింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని జీఎంఆర్ అనుబంధ సంస్థ అయిన రాక్సా సంస్థ ప్రతినిధులకు ఈవో సూచించారు. అలిపిరి చెక్ పాయింట్ వద్ద చెకింగ్ సమయాన్ని తగ్గించేందుకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక పరిష్కార మార్గాలను సూచించాలని కోరారు. టిటిడి విజిలెన్స్ విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని భక్తుల లగేజీ, వాహనాల స్కానింగ్ లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఈవో ఆదేశించారు.

**కొన్ని ముఖ్యాంశాలు :** తనిఖీ సమయంలో క్రాస్ ఓవర్‌లను నివారించేందుకు చర్యలు.. ఉన్న లగేజ్ స్కానర్‌ల స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్కానర్లు ఏర్పాటు.. లగేజ్ స్కానింగ్ ప్రక్రియను తరువాయి 4లో..

### సుమారు 2 వేల మందితో శ్రీకాళహస్తి ఆలయం వద్ద

## పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం

- ఉత్సాహంగా యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు
- యోగ మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది
- ప్రతి ఒక్కరు వారి దైనందిత జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొనసాగించాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా చేయాలి : శ్రీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి
- ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి నుంచి బయట పడటానికి యోగాను వారి జీవితంలో భాగంగా చేసుకోవాలి : బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ జూన్ 18 :** యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను క్రమం తప్పకుండా కొనసాగించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని శ్రీకాళహస్తి ఆలయం, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగాంధ్రబి2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,



బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగాను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా గౌరవ ముఖ్యమంత్రి గారు జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు తరువాయి 6లో..

## గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు..!

**- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప, పెన్ 3జూన్ 18 :** ప్రపంచ పర్యాటక మ్యాపులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గండికోట పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తుండగా.. మరోవైపు ఒబెరాయ్ సంస్థ ఆతిధ్య సేవల కోసం సిద్ధమవుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. గండికోట పర్యాటక కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డితో కలిసి.. సుప్రసిద్ధ ఒబెరాయ్ హోటల్ నిర్మాణానికి సంబంధించి కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనంతరం సమీపంలోని మైలవరం బోటింగ్ పాయింట్ ను, అక్కడికి వెళ్లే మార్గాన్ని ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం" భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక రంగాన్ని శాసిస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఆ దిశగా ఇప్పటికే గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. మరోవైపు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తూ.. అధునాతన, విలాసవంతమైన, ఉల్లాసభరితమైన సదుపాయాలతో.. స్టార్ హోటళ్ల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు పర్యాటకం, హాస్పిటాలిటీ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఒబెరాయ్ సంస్థ ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఒబెరాయ్ హోటల్స్ ఏర్పాటులో భాగంగా... ఆ సంస్థ చేపట్టే నిర్మాణాల వివరాలు, మౌలిక సదుపాయాలైన రోడ్లు, హెలిప్యాడ్, రిసార్ట్ భవనాలను నిర్మించనున్నారన్నారు. అనంతరం సంబందిత అంశాలపై జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ధర్మవరం ఆసుపత్రికి బీటీ రోడ్డుకు భూమి పూజ



**ధర్మవరం, పెన్ పవర్ జూన్ 18 :** ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో నూతనంగా నిర్మించబోయే బ్లాక్‌టాప్ (బీటీ) రోడ్ పనులకు బుధవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో రోజుకు వేలాది మంది రోగులు వస్తుండగా, రోడ్డు సదుపాయం వర్షాకాలంలో అత్యంత దయనీయ స్థితిలో ఉండటం వల్ల రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు మంత్రి వెంటనే స్పందించి బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాల్లో తగిన రహదారి సౌకర్యం ఉండకపోవడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టబడుతోంది. మంత్రి మార్గదర్శకతలో ధర్మవరం ప్రభుత్వాసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు చేయనున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, ప్రభుత్వానికి, మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి, వైద్య సిబ్బంది, బిల్లే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల పెన్ పవర్ జూన్ 18 :** హైదరాబాద్‌కు చెందిన శ్రీ శ్రీనివాస అనిదృత్ అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 10,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ఆయన ప్రతినిధి వై.రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



## హనుమంత వాహనంపై విహరించిన శ్రీ సుందరరాజస్వామి వారు




**తిరుపతి పెన్ పవర్ జూన్ 18 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు రెండవ రోజు వైభవంగా సాగాయి. ఉదయం 10-11 గం.ల మధ్య స్వామి వారికి కళ్యాణోత్సవం చేపట్టారు. మధ్యాహ్నం 3-4 గంటల మధ్య శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.45 - 6.15 గం.ల మధ్య ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రికి 7 - 8.30 గం.ల మధ్య హనుమంత వాహనంపై నాలుగు మాడ వీధుల్లో స్వామివారు విహరించారు.



**జూన్ 19న ముగింపు ఉత్సవాలు :** జూన్ 19న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 7 - 8.30 గం.ల మధ్య గరుడ వాహనంపై స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరిం టెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ కె.చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం

**యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నాం : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 18 :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలోని 1678 చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములను రాయితీపై రూ 2,67,26,984/-లు చెక్కును వ్యవసాయ అధికారి ప్రసాద్ తో కలసి పంపిణి చేసి రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరేన్స్ హాలు నందు వ్యవసాయ శాఖదికారులతో కలసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ యంత్రపరికరాలు, డ్రోన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలోని 1678 చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములను రాయితీపై రూ 2,67,26,984/-లు చెక్కును జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వ్యవసాయ శాఖ అధికారితో కలసి పంపిణి చేసి రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం మీద వ్యవసాయ శాఖ మీద ప్రత్యేక దృష్టి పెడుతుందని, దానిలో బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సాంకేతిక పరిజ్ఞానంతో ముందు చూపుతో వెళ్తున్నారని తెలిపారు. గతంలో 2018-19 ముందు రైతులకు యంత్రపరికరాలను సబ్సిడీపై అందించారని తెలిపారు. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ కు ముందుగానే మన జిల్లాలో 1678 చిన్న సన్న కారు రైతులకు సుమారుగా 6 కోట్లు విలువగల వ్యవసాయ యంత్ర పరికరములను అందించడం జరిగిందన్నారు. అందులో రాయితీ కింద రూ.2,67,26,984లు రైతులకు అందిస్తున్నామన్నారు. అలగే మీ ద్వారా కూడా సూచనలను సలహాలను తీసుకోవడం జరిగిందన్నారు. అందులో ఎక్కువ మంది రైతులు మినీ ట్రాక్టర్లు, రోటివేటర్లు , పవర్ స్ప్రెయర్లు , డ్రోన్లు కావాలని తెలిపారు. ఈ పరికరాలను వాడటం వలన ఎంత ఖర్చు అవుతుందనే వివరాలను కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయరంగ పరంగా రైతులకు అండగా ఉంటుదన్నారు. రైతులందరూ ప్రతి సచివాలయంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన అధికారులు ఉన్నారని, సంకేతిక పరంగా వారి సూచనలను సలహాలను కూడా తీసుకొని వ్యవసాయంలో ముందుకు పోవాలని తెలిపారు. ఏ సీజన్లో ఎటువంటి పంటలు వేయాలని తెలుసుకొని తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను పండించాలని కోరారు. రైతులకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్నటువంటి రాయితీలను సచివాలయాల ద్వారానే అందిస్తున్నాం కావున మీరు కూడా రైతులందరూ ప్రతి గ్రామంలో వున్నా సచివాలయ భవనాల నందు రైతులందరూ సమావేశమై వ్యవసాయం గురించి చర్చించుకోవడాని అనువుగా ఉంటుందన్నారు. అలాగే రైతులకు సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించి, యంత్రపరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. సాగులో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం బాగా పెరిగిందని, దానిని పూర్తిగా నివారించడానికి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మల్లించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కారణంగా ప్రజలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభించడమేకాక, రైతుకు సాగు ఖర్చు తగ్గుతుందని, పంటలకు అధిక ధర, భూసారం కూడా పెరుగుతుందన్నారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులకు మేలు చేసే కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అదే విధంగా చాల మంది రైతులు బ్యాంకుల నందు ఋణాలు పొంది పంటలు వేసి వున్నారని, కావున ప్రతి ఒక్క రైతు మీరు పండించే పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ఎందుకంటే రాబోవు కాలంలో వర్షాలు, వాతావరణ పరిస్తితి వలన పంటలు నష్టం వాటిల్లినప్పుడు రైతు నష్ట పోకుండా ఇన్సూరెన్స్ మనకు రక్షగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయశాఖాదికారులు, జిల్లాలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

- 964 మంది చిన్న, సన్న కార రైతులకు రూ.1.99 కోట్లు రాయితీ విడుదల
- రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, పెన్ పవర్ జూన్ 18 :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "వ్యవసాయ యాంత్రీకరణ సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో అర్హులైన 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసామన్నారు. సాగు నీటి లభ్యత, నల్లరేగడి భూములు జిల్లాలో అధికంగా ఉన్నాయని రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలన్నారు. అధికంగా నీటిని వాడటం, మోతాదుకు మించి పురుగుల మందులు వాడకం ద్వారా భూమిలో ఉన్న పోషకాలు నశించి నిస్సారవంతమై దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రైతులు సేంద్రీయ పద్ధతులు, పంట మార్పిడి, మిశ్రమ పంటలను వేసుకోవాలని సూచించారు. తద్వారా భూమిలో సూక్ష్మ పోషకాలు తిరిగి సమకూరి పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ డ్రోన్స్ వినియోగించడం తరువాయి 4లో..

## గుండెపోటుతో మరణించిన బాల చిదంబరయ్య సతీమణికి ఆర్థిక సహాయం

### డిప్యూటీ కమిషనర్ జయరాజు, ఎక్సైజ్ శాఖ రవికుమార్



కడప పెన్ పవర్ జూన్ 18 : కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ యందు P&Ecగా విధులు నిర్వహిస్తు గుండెపోటు తో ఆకస్మికముగా మరణించిన పి.బాల చిదంబరయ్య, సతీమనికి రాజశ్రీ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జయరాజ్ , కడప జిల్లా, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ కడప, ఉమ్మడి కడప జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ మరియు ఉమ్మడి కడప జిల్లా కాన్స్టేబుల్ & హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ వారి చేతుల మీద 1,44,000 ఆర్థిక సహాయం చేయడమైనది.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

### ఏపీ ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర నాయకులతో చర్చ



**తిరుపతి జూన్ 18, (పెన్ పవర్) :** వివిధ శాఖల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు ఆధ్వర్యంలో, తిరుపతికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి బి.వి.రమణ లను కలిసి బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు అమలు కావాల్సిన పీఆర్సీ,మధ్యంతర భృతి,కరువు భత్యం,సరెండర్ లీవ్, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రయోజనాల చెల్లింపు,తదితర బకాయిల మంజూరులో తీవ్ర జాప్యం,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు, సచివాలయ ఉద్యోగులకు బదిలీలో స్వంత మండలం నిబంధన తొలగింపు,నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు, మెడికల్ ఉద్యోగుల బదిలీలలో అవకతవకలు, చిత్తూరు డి.ఏం.హెచ్.వో. కార్యాలయంలో అధికారులు, సిబ్బంది యొక్క అవినీతి అక్రమ వ్యవహారాలు, వాటివల్ల వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులు, సచివాలయ ఉద్యోగులకు మామిడి ఫ్యాక్టరీలలో డ్యూటీలు, నిర్జీవమైన ఉద్యోగుల హెల్త్ కార్డులు,పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పలమనేరు సందర్శనకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం రాజీలేని పోరాటం చేయనున్నట్లు రాష్ట్ర నాయకులు ఈ మేరకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్జీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతియాదవ్, జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.రమణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ గెస్ట్ హౌస్‌లో "పాత్రికేయులకు యోగా శిక్షణ"

### పాత్రికేయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### : జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప పెన్ పవర్ జూన్ 18 :** కడప లోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఈ నెల 19వ తేదీన ప్రత్యేకించి ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై .. పాత్రికేయుల యోగ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## చర్చలు సఫలం.... ఇండియన్ సిమెంట్ లిమిటెడ్

### ఎర్రగుంట్ల : కలెక్టర్ డాక్టర్ చెరుకూరి


**కడప పెన్ పవర్ జూన్ 18 :** వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజక వర్గంలోని యర్రగుంట్ల లోని ఇండియన్ సిమెంట్స్ లిమిటెడ్ ప్లాంట్‌లో కార్మికులు, సంస్థ నిర్వహణ మధ్య ఇటీవల ఏర్పడిన విభేదాల పరిష్కారానికి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. వివరాల్లోకి వెళితే... ఎర్రగుంట్లలోనిఇండియన్ సిమెంట్ లిమిటెడ్‌లో రెండు ప్లాంట్ల మధ్య యాజమాన్యానికి కార్మికులకు మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి బుధవారం కలెక్టర్ ఇరువర్గాలతో చర్చలు నిర్వహించారు. ఈ చర్చల్లో ఉభయపక్షాలు కలసికట్టుగా పాల్గొని, పరస్పర అంగీకారంతో అన్ని సమస్యలను సఖ్యత పూర్వకంగా పరిష్కరించు కున్నాయి. ఈ పరిణామంతో ప్లాంట్‌లో నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.

## మామిడి కోతలపై గ్రామ సభలు

**పలమనేరు జూన్ 18,(పెన్ పవర్) :** గంగవరం మండలంలోని అన్ని గ్రామాల్లో మామిడి కోతలపై గ్రామ సభలు నిర్వహించడమే కాకుండా పూర్తి అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తామని బుధవారం ఉద్యానవన శాఖాదికారి వరప్రసాద్ అన్నారు.మామిడిలో తోతాపురి రకం కాయలను విడతల వారిగా కోతలు చేపట్టాలి,కేవలం పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలని అన్నారు. ప్రభుత్వం తోతాపురి మామిడి కి గాను ఒక్కొక కేజీకి 4రూపాయల మద్దతు ధర ప్రకటించటం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉన్న అన్ని జ్యూస్ ఫ్యాక్టరీలలో, మండిల దగ్గర ప్రభుత్వం ఉద్యోగులను విధులలో నియమించటం జరిగిందని,రైతులు మామిడి కాయలను పైన తెలిపిన ఏ ప్రదేశం లోనైనా అమ్మకం చేసుకోవచ్చును, రైతులు వచ్చేటప్పుడు వారి ఆధార్,1బి,బ్యాంక్ పాసుబుక్ జిరాక్స్ లు రెండు కాపీలు తీసుకుని వచ్చి, అక్కడ విధులలో ఉన్న ప్రభుత్వం అధికారుల వద్ద ముందుగా నమోదు చేపించుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే రైతుకు ప్రభుత్వం వారినుండి వచ్చే మద్దత్తు ధర నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనికి జమచేయడం జరుగుతుంది, రైతులు పక్వానికి వచ్చిన కాయలు మాత్రమే తీసుకురావలెను, ఈ కొనుగోలు ప్రక్రియ ఆగష్టు నెలవరకు ఉంటుంది కనుక రైతులు తొందరగా పడకుండా, పక్వానికి వచ్చిన కాయలు ముందు గా కోసుకుని, రానివి తరువాత విడతల వారిగా ఒక క్రమ పద్దతిలో కాయలు కోత నిర్వహించాలి, పక్వానికి రాని కాయలు కోసి తీసుకుని వెళ్ళినాయెడల మీకు సరైన ధరలు రావు.రైతులు నేరుగా ఫ్యాక్టరీకి కాయలు తీసుకువెళ్ళాలి అనుకుంటే ముందుగా వారితో మాట్లాడి,ఏ రోజు కు టోకెన్ ఇవ్వగలరో కనుక్కుని ఆరోజు మాత్రమే కాయలు ఫ్యాక్టరీకి పంపవలెనని ఆయన వివరించారు.

# పానగల్ గంగమ్మ తల్లికి సారె...





**శ్రీకాళహస్తి పెన్ పవర్ జూన్ 18 :** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసులు తదితరులు సారె సమర్పించారు. ముందుగా వార్డ్ నాయకులు మరియు కార్యకర్తలు బుజ్జి మేస్త్రి, మాజీ కౌన్సిలర్ ఆర్కాడ్ ముత్తు రెడ్డి,మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి (దాస్), ఆర్కాడ్ హేమంత్,సాయి,ఆర్కాడ్ కార్తీక్,మహేష్,చింటూ సాయి,గోపి,ప్రసాద్ మేస్త్రి,లీల,జనార్ధన్ తదితరులు మాజీ ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో ప్రదక్షణలు చేసి పట్టుచీర,పండ్లు,పసుపు,కుంకుమ, పూలమాల, వక్కలు, తమలపాకులు,నిమ్మకాయలు మాల, వేపాకులతో కూడిన సారెను జాతర నిర్వాహకులకు అందజేశారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్,కంఠా ఉదయ్ కుమార్,మాజీ పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్,మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,పులి రామచంద్ర, కోళ్లూరు హరినాయుడు, ఫజల్, పీఎం చంద్ర, అస్లాం, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి, నారాయణ,అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## "జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం"

### మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి




**కడప పెన్ పవర్ జూన్ 18 :** కడప నగరంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి నివాస కార్యాలయంలో నిర్వహించిన "జగన్ అంటే నమ్మకం–చంద్రబాబు అంటే మోసం" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, జమాల్ వలి హాజర య్యారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం.. తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధించారు. ఫించన్ పథకంలో, తల్లికి వందనం పథకంలో లక్షలాది మంది లబ్ధిదారులకు మోసం చేసారు. ఏడాది కూటమి పాలన పూర్తిగా విఫలం.. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను విస్మరించారు.

మహిళలు, రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు తప్పకుండా టీడీపీ నాయకుల చొక్కా పట్టుకునే పరిస్థితి. ప్రజలకు అండగా ఉండేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుంది. ఈ కార్యక్రమంలో మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానదయ, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, రాష్ట్ర సమక్త కార్యదర్శి ఆకా సురేష్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షఫీ ఉల్లా, రాష్ట్ర బీసీ కార్యదర్శి బసవరాజు, నగర మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ షఫీ, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, నాయకులు రాయల్ బాబు, షఫీ, పేట నాగరాజు, ఇస్మాయిల్, జాకీర్, జాఫర్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ప్రధానోపాధ్యాయురాలు ఎం.సులోచన రాణి

### పిల్లలను బడుల్లో చేర్చాలంటూ 21వ వార్డులో ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం



**కడప కార్పొరేషన్ పెన్ పవర్ జూన్ 18 :** నాణ్యమైన విద్య ను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని కడప శివారులోని రాజీవ్ గృహకల్పలోని (21వ వార్డు) నగరపాలక మోడల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం సులోచన రాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్వీ ప్రసాద్ రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ, జె.ఆనంద కుమార్, టి సత్యనారాయణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సల్మాన్ ఖాన్, సిబ్బంది విజయ కలసి ఇంటింటికి వెళ్లి విద్య యొక్క ఆవశ్యకతను వివరించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులు కూలీల విశ్రాంతి సమయమైనా సాయంత్రం వేళల్లో వెళ్లి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను పాఠశాలలకు పంపాలని కోరారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్యాగు, యూనిఫామ్, బెల్ట్, షూ, సాక్సులు, మధ్యాహ్నం పౌష్టికాహారం ప్రభుత్వం పిల్లలకు అందిస్తోందని అవగాహన కల్పించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థి అమ్మ అకౌంట్లో ' తల్లికి వందనం' పేరుతో ప్రభుత్వము రూ.15వేలు జమ చేస్తోందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఇక్కడ ఉన్నారని తెలిపారు. చక్కటి విద్యా బోధనతో పాటు విలువలు కలిగిన విద్యను అందిస్తామని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు.

## తల్లికి వందనం డబ్బు అడగడానికి వెళ్లిన వారిపై వెల్ఫేర్ అసిస్టెంట్ దాడి

### గాయపడ్డ బాధితులను ప్రభుత్వాసుపత్రికి తరలించిన 108 సిబ్బంది



**తంబళ్లపల్లె జూన్ 18, (పెన్ పవర్) :** తల్లికి వందనం అడిగిన వారిపై వెల్ఫేర్ అసిస్టెంట్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బుధవారం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని, బి.కొత్తకోట మండలం, గుమ్మసముద్రం గ్రామంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితులు తెలిపిన వివరాలు.. ఒడిగిలవారిపల్లికి చెందిన నాగభూషణం, అనురాధ, శంకరప్ప తదితరులు గుమ్మసముద్రంలోని సచివాలయానికి తల్లికి వందనం డబ్బు పడిందా.. లేదా..? అని అడగడానికి వెళ్లారు. డబ్బు పడిందా లేదా అని మాట్లాడడంతో ఆగ్రహించిన సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దాడి చేసి ముగ్గురిని గాయపరిచాడు. గాయపడ్డ వారిలో ఒడిగిలవారి పల్లెకు చెందిన నాగభూషణం, అనురాధ, శంకరప్ప ఉన్నారు. బాధితులను బి కొత్తకోట 108 సిబ్బంది వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరన్ని వివరాలు పోలీసుల విచారణ లో తెలియాల్సి ఉంది.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 18 :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు.యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మణిరత్నం నగర్ లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడారు.యోగా సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మునిరత్నం నగర్ ప్రాంతంలో గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిగడపకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడం కోసం గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట,గుడ్ మార్నింగ్ నాయుడుపేట కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుని,వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో సైతం గుడ్ మార్నింగ్ కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు.ప్రతి శుక్రవారం సూళ్లూరుపేట లోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం పొదుపు గ్రూపులోని ఆర్పీలకు ట్యాబ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,బిజెపి పట్టణ అధ్యక్షులు పి రాజశేఖర్ రెడ్డి, శ్రీ పోలేరమ్మలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్,పలుకూరు ముత్యాలయ్య, మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం అలిపిరి టోల్ ప్లాజా పునరుద్ధరణ

**(3వ పేజీ తరువాయి)** వేగవంతం చేసేందుకు లగేజ్ స్కానర్‌లను పెంచాలి. లగేజ్ కన్వేయర్ బెల్ట్‌ల ను పెంచి భద్రతా తనిఖీలో ఎక్కువ సమయాన్ని నివారించే అంశం పరిశీలన.. అలిపిరి టోల్ ప్లాజాలోని చివరి రెండు భద్రతా లేన్‌లలో మరింత మంది భద్రతా సిబ్బంది నియామకం.. రాబోయే రెండు దశాబ్దాల పాటు భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక భద్రతా అంశాల ప్రతిపాదనలు సూచించాలని రాక్సా ప్రతినిధులను ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో రాక్సా సీఈవో అమిత్ దార్, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సీవిఎస్వో మురళీ కృష్ణ, సీఈ శ్రీ సత్యనారాయణ, ఈఈ వేణు గోపాల్, ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు సదా లక్ష్మి, శ్రీ రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ



**(3వ పేజీ తరువాయి)** ద్వారా సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో బిపిటి నంద్యాల సన్న వరి రకం పండిస్తున్న సందర్భంగా రైతులు తొందరపడి విక్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకునేలా చూడాలన్నారు. అందుకు మార్కెటింగ్ శాఖ వారి సహకారంతో 145 గోడౌన్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి అవసరమైన రహదారి, మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గిడ్డంగులలో పండించిన పంటలను నిల్వ చేసుకోవడం ద్వారా రానున్న రోజుల్లో మంచి ధర రావడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ ఒకే పంట వేయకుండా వాతావరణ పరిస్థితులకు అణుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో నంద్యాల రకం యాపిల్ పండు కూడా మార్కెట్లోకి వచ్చే అవకాశం వుందన్నారు. జపాన్ దేశంలో పండించే మియా జాకీ అనే మామిడి పండు అక్కడి వాతావరణ పరిస్థితులకు చెట్టుకు ఆరు పండ్లు కాస్తే, అదే చెట్టును జిల్లాలో వేయగా ఇక్కడి వాతావరణ పరిస్థితులకు వంద పండ్లు కాయడం జరుగుతోందన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు, మెలకువలను రైతులు పాటిస్తూ పండించిన పంటకు వారే ధరను నిర్ణయించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్స్, గోడౌన్లు నాబార్డు, హార్టికల్చర్ వారి సహకారంతో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు యంత్ర పరికరాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పటికీ మోతాదుకు మించి వినియోగించకుండా చూడాలన్నారు. కల్తీ, నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో లక్ష మంది కౌలు రైతులు ఉన్నారని, ఈ ఏడాది 30 వేల మంది రైతులకు సీసీ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌలుదారులకు ఇచ్చే సిసిఆర్సి కార్డులు 11 నెలలు చెల్లుబాటులో ఉంటుందన్నారు. కౌలు రైతులందరికీ పండించిన పంట ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించామన్నారు. ఈ సంవత్సరం అదనంగా 20 శాతం రుణాలు మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుండి నివేదిక రావడం జరిగిందన్నారు. అందుకు రైతులు విపత్కార పరిస్థితులు వచ్చిన కాపాడుకోవడంతో పాటు ఏ పంట వేయాలి అనే విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదేవిధంగా రైతు కుటుంబాల సంక్షేమానికి సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం వైపు అందజేయడంతో పాటు రైతుల సమస్యలను రాష్ట్రానికి వివరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం 964 మంది చిన్న, సన్న కార రైతులకు వ్యవసాయ పరికరాల రాయితీ రూ.1.99 లక్షలు విడుదలకు సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. అదే విధంగా పిజిఆర్ఎస్ హాల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు, సాంకేతికత పరంగా అవసరమైన సహాయ సహకారాల గురించి రైతులు వ్యవసాయ అధికారులను వివరించారు.

## వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18 :** గిద్దలూరు మండలంలో గడికోట , ఉయ్యాలవాడ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బైలడుగు బాలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ రైతులు సకాలంలో వ్యవసాయ , అనుబంధ శాఖల అధికారుల సూచనలను పాటిస్తూ ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో రైతులు అధిక దిగుబడుల కొరకు విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాల లభ్యత క్షీణించి భూములు పాల చౌడు, కారు చౌడు నెలలుగా మారుతున్నాయని. భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు,వానపాముల ఎరువులు, పశువులు ఎరువులు వంటి ఎరువులు వాడి సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధిక దిగులు వస్తాయని, సాంప్రదాయ సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు తగ్గినందువలన సేంద్రియ కొరతను తీర్చే పచ్చి ఆకు రొట్టెపైర్లు అయిన జిలుగులు, జనుములు, పిలిపిసర్లు పెంచి భర్తీ చేయవచ్చునని, " పచ్చి రొట్టె పైర్ల సాగు ఆవశ్యకత"ను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం కౌలు రైతులకు కౌలు కార్డులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో పీ ఏసీ ఎస్ , సంజీవరావుపేట చైర్మన్ ఎమ్. రామసుబ్బయ్య, నాయకులు చంద్రశేఖర్, రంగస్వామి, వెంకటయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి ఈశ్వర్ రెడ్డి,గ్రామ వ్యవసాయ, పట్టు పరిశ్రమ సహాయకులు రాణా ప్రతాప్ నాయక్, సురేఖ, వెటర్నరీ అసిస్టెంట్ , రైతులు పాల్గొన్నారు.

## ముక్కంటి ఆలయంలో అక్షరాభ్యాసం



**శ్రీకాళహస్తి :పెన్ పవర్ ప్రతినిధి జూన్ 18 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో గురు దక్షిణామూర్తి సన్నిధి వద్ద బుధవారం అక్షరాభ్యాసం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులకు ఆలయం తరఫున పలకలు అందజేశారు. అనం తరం ఆలయ పండితులు కలశస్థాపన చేసి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థుల చేత ఎమ్మెల్యే ఓం నమశ్శివాయ రాయించి అక్షరాభ్యాసం చేయించారు.

## శ్రీకాళహస్తిలో యోగాంధ్ర కార్యక్రమం

**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 18 :** శ్రీకాళహస్తిలో బుధవారం జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బీజేపీ నాయకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఒత్తిడి తట్టుకుంటూ జీవితంలో మార్పు తీసుకురావడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 21 తిరుపతిలో కూడా యోగాంధ్ర జరుగుతుందన్నారు.

## వెంకటగిరిలో ఎలుగుబంటి దాడి



**వెంకటగిరి /పెన్ పవర్ /జూన్ 18 :** వెంకటగిరి రూరల్ మండలం పాలెంకోట అటవీ ప్రాంతంలో ముగ్గురుపై ఎలుగుబంటి తీవ్రంగా దాడి చేసిన ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది. వెంకటగిరి మండలం పాలెంకోటకు చెందిన ముగ్గురు వ్యక్తులు కట్టెలు కొట్టుకోవడం కోసం అడవి లోకి వెళ్లి కట్టెలు కొడుతుండగా వారిపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వారిని వెంటనే వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ఇలాంటి ఘటనలతో స్థానికులు భయందోళనకు గురవుతున్నారు స్థానికులు తెలిపారు.

## గుంతూరు గ్రామపంచాయతీలో పాల్గొన్న పలమనేరు ఆర్డిఓ భవాని




**బంగారుపాళ్యం/పెన్ పవర్/జూన్ 18 :** బంగారుపాలెం మండలం గుంతూరు,తిమ్మోజి పల్లి గ్రామపంచాయతీలలో పలమనేరు ఆర్డీవో భవాని బుధవారం మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. మండలంలోని రైతులు మామిడి పంటలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె రైతులతో ఆరా తీశారు. ఇలా రైతులు నష్టపోవడం ఎప్పుడు జరగలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా 12 రూపాయలు నిర్దేశిత రేటు ప్రకటించిన కొంతమంది కలెక్టర్ ను బేఖాతరు చేస్తూ రైతులను మోసగిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ నిర్దేశించిన రేటుకు రైతుల నుండి కొనుగోలు చేయాలని ఆమె పేర్కొన్నారు. కొన్నిచోట్ల రాంపులను పరిశీలించారు. రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో యోగ సాధనలో పాల్గొనాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18 :** యోగాసనాలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని వేదికల వారీగా ట్యాగ్ చేసి, సకాలంలో వచ్చి పాల్గొనేలా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చెప్పారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి అవసరమైన సాధన, సర్టిఫికెట్ల ప్రదానముపై మరింతగా దృష్టి సారించాలని కె.విజయానంద్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ విభాగ సీనియర్ వైద్యులు భీమ్ నాథ్, డిఆర్డిఏ పి.డి. నారాయణ, మెప్మా పీ.డీ. శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మామిడిపై మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లించే వారిపై చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 18 :** తోతాపురి మామిడి పై ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లించే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తోతాపురి మామిడి కొనుగోలు అంశంపై గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో రెవెన్యూ డివిజనల్ అధికారులతో, తాసిల్దార్లతో మరియు ఉద్యాన అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు మామిడి కాయలు పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని, చివరి కాయ వరకు ప్రభుత్వం ప్రతి మామిడి కాయకు కిలో 4 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దామలచెరువులోని ట్రేడర్లు రైతుల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా తక్కువ ధర చెల్లిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గుజ్జు పరిశ్రమలకు మామిడికాయలను తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజువారీగా వారికి కావలసిన మామిడికాయల సామర్థ్యాన్ని ముందుగానే తెలియచేయాలన్నారు. జిల్లాలో మామిడి పంట ఉత్పత్తి ఎక్కువగా ఉన్న కారణంగా ప్యాకింగ్ మెటీరియల్ ని సమకూర్చుకొని ప్రాసెసింగ్ యూనిట్ల కెపాసిటీని పెంచుకోవాలన్నారు.రైతులకు రావలసిన డబ్బుని త్వరలో అందించాలని, ధరల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఉద్యాన అధికారులు ఎప్పటికప్పుడు రైతుల వివరాలను సేకరించి నమోదు చేయాలని తెలియజేశారు. మండలాలలోని తహసిల్దార్లు, ఉద్యాన అధికారులు మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అట్టి సమాచారం అందరూ అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులు ప్రతిరోజు వారి ప్రాంతంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద మామిడికాయల సేకరణకు సంబంధించిన సమాచారాన్ని పాత్రికేయులకు పత్రికాప్రకటన రూపంలో పంపాలన్నారు.అట్టి పత్రికాప్రకటనల పేపర్ క్లిప్పింగ్స్ లను మరుసటి రోజున తనకు పంపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉద్యానవన శాఖ అధికారులు, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు, ట్రేడర్స్, రైతు సంఘ నాయకులు, మార్కెట్ యార్డ్ యజమానులు, తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**





**తిరుపతి, పెన్ పవర్ జూన్ 18 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.బుధవారం సాయంత్రం స్థానిక అలిపిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని హోటల్ కేబీఆర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తిరుపతి లాంటి జిల్లాలో పోలీసింగ్ సాహసంతో కూడుకున్నదన్నారు. తిరుపతి సిటీలో 4.50 లక్షల జనాభాతో పాటు సుమారు ఒకటిన్నర లక్షల బయట ప్రాంత జనాభా ఉంటారన్నారు. మొత్తం ఆరు లక్షల మంది జనాభాను నియంత్రించాలంటే సాంకేతికతను ఉపయోగించుకోవాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే నేడు మేజర్స్ జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా 31 లక్షల రూపాయలు విలువ చేసే 120 అధునాతన టెక్నాలజీతో కూడిన కెమెరాలను పోలీస్ శాఖకు అందించడం శుభసూచకం అన్నారు. ఇందుకు నిధులు అందించిన ఫ్రీడమ్ ఆయిల్ సంస్థకు ఆయన అభినందనలు తెలియజేశారు. రియల్ టైం పోలీసింగ్, రియల్ టైం క్రైమ్ కంట్రోల్ అంశంలో సాంకేతికతను ఉపయోగించి చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం తెలియజేస్తూ ఉంటారన్నారు. అట్టి సాంకేతికతను పోలీస్ శాఖ ఉపయోగించుకొని క్లిష్టతరమైన క్రైమ్ లను సీసీ కెమెరాల సహాయంతో ఛేదించడం, నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడంలో పోలీస్ శాఖ అహర్నిశలు కష్టపడుతూ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సీసీటీవీలు ఏర్పాటు చేయడం వల్ల పోలీస్ వారు గమనిస్తూ ఉంటారన్న దృష్టితో నేరాలు తగ్గే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా మానవ వనరులను తక్కువగా ఉపయోగించుకునేలా రాత్రి సమయాల్లో తిరుపతి నగరంలో డ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టే చర్యలు పోలీస్ శాఖ చేసిందన్నారు. పోలీస్ శాఖకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**ప్రయాణికుల భద్రత, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి : జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జీవకోనలోని 40 ప్రాంతాలలో 31 లక్షల రూపాయల విలువ చేసే120 అధునాతన సాంకేతికతో కూడిన సీసీ కెమెరాలను జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు ఆ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. వీరితో పాటు ఈ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాటు అందించిన తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎస్ అయ్యప్ప కు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలంటే అసాంఘిక శక్తుల కాళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేర నియంత్రణతో పాటు, నేరాలు జరిగినప్పుడు వాటిని కనిపెట్టడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకంగా మారుతాయన్నారు. జీవకోన లాంటి ప్రాంతంలో చీమ చిటుక్కుటమన్న సమాచారం తెలిసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఆకతాయిల నుండి ఈ సీసీ కెమెరాలు కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజల పైనే ఉందన్నారు. అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే పోలీస్ నెంబర్ 112 కు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పోలీసు, రెవెన్యూ వ్యవస్థలు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామన్నారు. తాము చేసే ప్రతి కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ని తాము ఆహ్వానించామని, తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా గతంలో డ్రోన్ కెమెరాలను, సోలార్ ఆధారిత కెమెరాలను తమ శాఖకు అందించడంలో జిల్లా కలెక్టర్ యొక్క పాత్ర ఎంతో ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చాలా తక్కువ వ్యవధిలో ఈ ప్రక్రియను కార్యరూపం దాల్చడంలో సహకరించిన జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ ఆయిల్), హైదరాబాద్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ఇండియా లిమిటెడ్ (ఫ్రీడమ్ ఆయిల్), హైదరాబాద్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తమ సంస్థ గత 8 సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని అందులో భాగంగానే తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో తమ సంస్థ తరఫున సీసీ కెమెరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ దాడులు స్కూల్ బస్సుల స్వాధీనం




**తిరుపతి పెన్ పవర్ జూన్ 18 :** జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ నాలుగు బృందాలుగా పాఠశాల మరియు కళాశాల బస్సులపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంలో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండాలని వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం లేని బస్సులను నడప రాదని ఇదివరకే రవాణాశాఖాధికారి స్కూల్ మరియు పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. మోటార్ వాహనాల నియమ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 15 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో పర్మిట్ లేకుండా రెండు వాహనములు ,సామర్థ్య ధ్రువీకరణ అనుమతి పత్రం లేకుండా నాలుగు మరియు త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలు నాలుగు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనం ఒకటి ఉండటం పట్ల రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలను ముమ్మరంగా చేయాలని చేయించారు. మోటార్ వాహనాల రూల్ 185 ప్రకారము వాహన యాజమాన్యం మరియు డ్రైవర్లు విధిగా అన్ని నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ , స్కూల్ యాజమాన్య కమిటీ సమన్వయంతో కలిసి విద్యార్థుల భద్రతకు భవిష్యత్తుకు ఎలాంటి భంగం కలగకుండా చేయాలని రవాణా శాఖ అధికారి కోరడం జరిగింది. ఈ తనిఖీలు కరకంబాడి సర్కిల్, రామాంజపల్లి జంక్షన్, రేణిగుంట రోడ్డు మరియు తిరుచానూరు రోడ్డు యందు నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు,శ్రీమతి అతికా నాజ్, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్ మరియు రమణ నాయక్ పాల్గొన్నారు. అన్ని పాఠశాల మరియు కళాశాలల వాహనాల అపరాధ రుసుము రెండు లక్షల రూపాయలు విధించడం జరిగింది. అగ్నిమాపక నియంత్ర పరికరము లేని మూడు బస్సులపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది.







## సేవ్ ఆర్‌డిటి పాదయాత్రకు ఐక్య విద్యార్థి సంఘాల మద్దతు

**కరువు జిల్లాలో విద్యాభివృద్ధికి సహకరించిన ఆర్డిటిని గొంతు నులుమే ప్రయత్నంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**



**కళ్యాణదుర్గం పెన్ పవర్ జూన్ 18 :** ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ఎను పునరుద్ధరించాలని సేవ్ ఆర్డిటి పేరుతో పాదయాత్ర చేస్తున్న మాజీ ఎంపీ వైఎస్ఆర్పిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గారి పాదయాత్రకు వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ఐక్య విద్యార్థి సంఘాలు(ఎస్ఎఫ్ఐ,ఐస, పిడిఎస్యు,ఆర్ వై ఎఫ్ ) మద్దతు ఇచ్చాయి ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ఉల్లికల్లు గ్రామంలో పాదయాత్ర చేస్తున్న తలారి రంగయ్య గారిని విద్యార్థి నాయకులు కలిసి వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ అనంతపురంకి సంజీవినిల పనిచేసిన ఆర్డిటిని కేంద్రం కుట్రపూరితంగా అణచివేసే ఆర్ డి టి మీద విషం కక్కే ప్రయత్నం చేస్తుందని అనంతపురం జిల్లాలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి ఎంతో మందికి జీవనాధారంగా ఉన్న ఆర్డీటీని సమూలంగా పెకలించి వేయాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కొన్ని వేల మంది విద్యార్థులను ఆర్డిటి సెట్ ద్వారా కార్పొరేట్ కళాశాలలో చదివించి వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి కృషి చేసిందన్నారు. అదేవిధంగా కొన్ని లక్షల మందికి కార్పొరేట్ వైద్యాన్ని సైతం ఉచితంగా అందించి వారికి ప్రాణాలకు భరోసాగా నిలిచిందన్నారు. రెక్కడితే గాని డొక్కాడని ఎంతోమంది నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ఆర్డిటికే చెందుతుందన్నారు అలాంటి సంస్థను అనంతపురం నుంచి తరిమే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆర్డిటి పరిరక్షణ కోసం నడుం బిగించిన తలారి రంగయ్య గారికి విద్యార్థి మరియు యువజన లోకం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు భవిష్యత్తులో ఆర్డిటి సంరక్షణకై ఎలాంటి కార్యక్రమం నిర్వహించిన స్వచ్ఛందంగా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐస రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బంగి శివ,పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్, విప్లవ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ వైయస్సార్ విద్యార్థి భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సుల్తాన్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు అజయ్, జిల్లా కార్యదర్శి నిశాంత్,అనంతపురం నగర అధ్యక్షులు కైలాష్, కార్యదర్శులు ఫయాజ్,రాహుల్ రెడ్డి, గౌస్ భాష, కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మౌలాబాయ్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య



**దొరవారిసత్రం,పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 18 :** దొరవారి సత్రం మండలం వేణుంభాకం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌలాబాయ్ ని సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ఇటీవల మౌలాబాయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బుధవారం నాయకులతో కలిసి వేణుభాకంలోని మౌలాబాయ్ నివాసానికి చేరుకుని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. కిలివేటి సంజీవయ్య వెంట నవోదయ హైస్కూల్ ఈశ్వరవాక పద్మనాభరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు మునస్వామినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, నాయకులు నెలబల్లి సురేష్ రెడ్డి, జాల రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

## వరి సాగులో నల్లి నివారణకు జాగ్రత్తలు పాటించాలి



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 18 :** ఎడగారు వరి సాగులో నల్లి నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ నాగార్జునసాగర్ సూచించారు. బుధవారం నాయుడుపేట మండలం లోని అన్నమేడు,పుదూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ డి ఏ నాగార్జున సాగర్ ఏడగారు వరి సాగులో నల్లి నివారణకు తీసువలసిన జాగ్రత్తలు వివరించారు. నల్లి సోకిన వరి పైరు ఆకులు తెల్లగా మారిపోయి ఆకులు పైన తెల్లటి చుక్కలు ఏర్పడుతాయని తెలిపారు.దీని నివారణకు ఓబేరాన్,ఓమిటీ, ప్రొఫైనోఫోస్ వంటి మందులు పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్, పలువురు రైతులు ఉన్నారు.

## అంజిమేడు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 18 :** ఏర్పేడు మండలం అంజిమేడు అంగన్వాడి కేంద్రంలో నూతనంగా అంగన్వాడి కేంద్రంలో ప్రవేశం పొందిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు .అంగన్వాడీ కేంద్రం టీచర్ స్వర్ణలత తల్లులందరిని పిలిపించి నూతనంగా అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రంకు క్రమం తప్పకుండా పంపి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ప్రగతి సిబ్బంది మురుగయ్య వెంకటేశు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డసాల్ట్ సంస్థతో అనిల్ అంబానీ కంపెనీ డీల్.. ఫాల్కన్ జెట్స్ తయారీ.. దూసుకుపోతున్న స్టాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** అనిల్ అంబానీ ఇదొక ఫెయిల్డ్ బిజినెస్ మెస్ స్టోరీ అంటూ గతంలో వార్తలు వచ్చేవి. కానీ ప్రస్తుతం ఆయన ప్రయాణం లక్షల మంది యువ వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా మారుతోంది. పడటం కాదు దాని నుంచి తిరిగి ఎలా లేవాలి, ఎలా నిలదొక్కుకోవాలి అనే అంశాలను అనిల్ జీవితం అందిస్తోంది. వ్యాపారవేత్తగా తన రెండవ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన అంబానీ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులు, విజయాలతో ముందుకు సాగుతున్నారు. తాజాగా అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ రఫేల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద కంపెనీ అనుబంధ సంస్థ రిలయన్స్ ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఫ్రెంచ్ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ మధ్య డీల్ జరిగింది. దీనికింద డసాల్ట్ సంస్థకు చెందిన ఫాల్కన్ 2000 బిజినెస్ జెట్లను సంయుక్తంగా భారతదేశంలో తయారు చేసేందుకు ఇరు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ వార్త బయటకు రావటంతో రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ షేర్లు నేడు 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకాయి. ఒప్పందం కింద డసాల్ట్ సంస్థ తొలిసారిగా భారతదేశంలో తన ఫాల్కన్ విమానాలను అసెంబుల్ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్ బయట వీటిని అమెరికా, కెనడా, బ్రెజిల్ లో ఉత్పత్తి చేస్తుండగా ఈ జాబితాలోకి భారత దేశం కూడా అంబానీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా ఎంట్రీ ఇచ్చింది. 2028 చివరి నాటికి కార్పొరేట్, సైనిక అవసరాల కోసం డసాల్ట్ మేడ్ ఇన్ ఇండియా ఫాల్కన్ 2000 జెట్స్ డెలివరీని మ్నొదలుపెట్టే లక్ష్యంతో తాజా డీల్ జరిగింది. రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ వరుసగా డిఫెన్స్ రంగంలో అనేక ప్రాజెక్టులను చేపడుతూ వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. దీని ఫలితంగా గడచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 83 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు భారీ రాబడులను అందించాయి. అలాగే కంపెనీ షేర్లు 2025 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 20 శాతానికి పైగా రాబడిని అందించాయి. కంపెనీ షేర్ల 52 వారాల గరిష్ఠ ధర రూ.421 వద్ద ఉండగా.. నేడు మార్కెట్లు ముగిసే సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ. 386.50 వద్ద తన ప్రయాణాన్ని ముగించింది.

## బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్.. హాజరుకాని కిషన్ రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష ఎంపీలతో తెలంగాణ సచివాలయంలో ఇరిగేషన్ శాఖ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తోంది. బనకచర్ల వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని వివరిస్తున్నారు ఇరిగేషన్ అధికారులు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్



రెడ్డి, సురేష్ షెట్కార్,రేణుకా చౌదరి,ఎంపీ చామల, ఓవైసీ, బీజేపీ నుంచి డీకే అరుణ,రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుంచి రవిచంద్రన్ హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరు కాలేదు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. బనకచర్లపై కేంద్రానికి ఏపీ ప్రీ ఫిజిబులిటీ సమర్పించిందన్నారు.ఏపీ పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించిందని చెప్పారు.అన్ని పార్టీలను మేము సంప్రదించాం.. బనకచర్లపై అన్ని పార్టీల ఎంపీల అభిప్రాయాలు కీలకమన్నారు. సీఎం సూచనలతో అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు.

## రెండో బిడ్డకు జన్మనిచ్చిన టాలీవుడ్ హీరోయిన్?.. పోస్ట్ పెట్టింది సరే.. ఎందుకింత సీక్రెట్?

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ బ్యూటీ ఇలియానా క్రేజ్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడలో పలు మూవీస్ చేసి స్టార్ డం




సంపాదించుకుంది. ఇప్పుడీ ఈ బ్యూటీ సినిమాలకు దూరంగా ఉంటూ ఫ్యామిలీ లైఫ్ లీడ్ చేస్తోంది. ఇలియానా పోర్చుగీసుకి చెందిన వ్యాపార వేత్త మైఖేల్ డోలన్?ను పెళ్లాడిన విషయం తెలిసిందే. ఈ జంటకి ఆగస్టు 2023 సంవత్సరంలో కొడుకు పుట్టాడు. ఇక ఇటీవల ఆమె రెండోసారి కూడా తల్లి కాబోతోందని వార్తలొచ్చాయి. అయితే, ఇటీవలే ఫాదర్స్ డే సందర్భంగా ఓ పోస్ట్ పెట్టి అందరికీ సర్ప్రైజ్ ఇచ్చింది.అందులో తన భర్త డోలన్.. పసికందును ముద్దాడుతున్న ఫొటోను షేర్ చేసింది. దానికి బెస్ట్ డాడీ అని క్యాప్షన్ ఇచ్చింది. రోజుల బిడ్డతో ఉన్న ఆ ఫోటో కనిపించడంతో నెటిజన్లు 'ఇలియానా రెండో బిడ్డకు జన్మనిచ్చిందా?" అని ప్రశ్నిస్తున్నారు.మరి ఈ విషయంపై మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వకుండా సీక్రెట్ గానే ఉంచారు. అభిమానులు మాత్రం ఇలియానా అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. త్వరలో మంచి రోజు చూసి చెబుతుందేమో చూడాలని? పోస్ట్ పెట్టింది సరే..ఎందుకింత సీక్రెట్ ఉంచుతుంది? అనౌన్స్ చేయొచ్చు కదా.. ? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇక ఇలియానా కెరీర్ వి షయానికి వస్తే. తెలుగుతో పాటు తమిళం, హిందీ. భాషల్లో నటించి తన మార్క్ వేసింది. ఇటీవల ఆమె 'దోబెర్ దో ప్యార్' అనే హిందీ చిత్రంలో కనిపించింది. అయితే ప్రెగ్నెన్సీ కారణంగా ఆమె 'రైడ్ 2' వంటి పెద్ద అవకాశాలను వదులుకోవాల్సి వచ్చింది.చివరగా తెలుగులో అమర్ అక్బర్ ఆంటోని సినిమాలో నటించింది. 2024లో "డో ఔర్ డో ప్యార్" అనే హిందీ మూవీలో నటించింది. షీర్షా గుహా ఠాకుర్తా తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ మూవీలో విద్యా బాలన్, ప్రతీక్ గాంధీ కీలక పాత్రల్లో కనిపించారు.ఆ తర్వాత సోషల్ మీడియాలో వరుస పోస్టులతోనే తెలుగు ప్రేక్షకులకు కనిపిస్తుంది.

# ఇరాన్ యుద్ధంలోకి దిగబోతున్నాం: ట్రంప్ ప్రకటనతో మూడో ప్రపంచ యుద్ధం వచ్చేసిందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** గడచిన ఆరు రోజులుగా ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య దాడులు ప్రతిదాడులు తారా స్థాయికి చేరాయి. అమెరికా పదేపదే హెచ్చరించినప్పటికీ అవి అస్సలు పట్టించుకోని ఇరాన్ సుప్రీం కమాండర్ ఖమేనీ. ఇరాన్ లొంగిపోదని ఖమేనీ తాజాగా ఒక టీవీ ప్రసంగం ద్వారా ప్రకటించారు. ఏదైనా %ఖూ% సైనిక జోక్యం కోలుకోలేని నష్టాన్ని తెస్తుందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ రాత్రి దాడుల తర్వాత వేల మంది ప్రజలు టెహ్రాన్ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోయిన తరుణంలో ఖమేనీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా యుద్ధంలోకి దిగితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఖమేనీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే మరోపక్క అమెరికా మాత్రం ఇజ్రాయెల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనే అంశంపై ఆలోచినట్లు వెల్లడైంది. ప్రస్తుతం ఇరాన్ బేషరతుగా సరెండర్ కావాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును తిరస్కరిస్తున్నట్లు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తన తాజా టీవీ ప్రసంగంలో వెల్లడించారు. ఈ పరిస్థితులు ప్రస్తుతం మూడో ప్రపంచ యుద్ధం దిశగా దారితీస్తున్నాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఇరాన్ దేశంతో యుద్ధం ఇజ్రాయెల్ కు భారీ భారంగా మారుతోంది. అయితే ప్రస్తుతం ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ ఇంటర్ సెప్టార్లు కేవలం 10 రోజులకు సరిపోతాయని వెల్లడైంది. ఈ తరుణంలో అమెరికా నుంచి సరఫరాలు పెంచుకోవటం లేదా నేరుగా అమెరికా సైనికులు యుద్ధ రంగంలోకి దిగటం అనే రెండు చివరి ఆప్షన్లు మిగిలి ఉన్నాయని యుద్ధ నిపుణులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ చేస్తున్న బాంబు దాడుల నుంచి తనను తాను రక్షించుకునే "చట్టబద్ధమైన" హక్కు ఇరాన్‌కు ఉందని టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌కు అమెరికా ప్రత్యక్ష సైనిక సహాయం అందించడం వల్ల మధ్యప్రాచ్యం తీవ్రంగా అస్థిరపడుతుందని రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ బుధవారం హెచ్చరించారు. గడచిన 5 రోజుల్లో ఇజ్రాయెల్ చేసిన దాడులతో ఇరాన్ లోని 1100 ప్రాంతాల్లో బాంబుల మోత మోగింది.

**ఇరాన్ కి ట్రంప్ వార్నింగ్..**

సుప్రీం లీడర్ అని చెప్పుకుంటున్న ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో ఖచ్చితమైన ప్రదేశం తమకు తెలుసని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో అన్నారు. ఆయన తమకు చాలా ఈజీ టార్గెట్ అని, అయితే అతడిని తాము చంపాలని అనుకోవటం లేదని చెప్పారు. కనీసం ప్రస్తుతానికి చంపే ఉద్దేశంలో లేనట్లు చెప్పారు. అయితే తాము సామాన్య ప్రజలు, అమెరికా సైనికులపై దాడులను సహించబోమని హెచ్చరించారు. తమ సహనాన్ని పరీక్షించొద్దని.. దీనిని మీరు త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాయని తాను భావిస్తున్నట్లు ఖమేనీకి వార్నింగ్ ఇచ్చారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం: సోదరుడి పాడె మోసిన రమేష్ విశ్వాస్..భావోద్వేగ వీడియో వైరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఎంత విషాదాన్ని మిగిల్చిందో తెలిసిందే..ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితోపాటు 54 మంది బీజే మెడికల్ కాలేజీ మెడికోలు కూడా ప్రాణాలు కోల్పోయారు. చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు రమేష్ విశ్వాస్ బతికి బయటపడ్డాడు.. అయితే ఇదే ప్రమాదంలో రమేష్ విశ్వాస్ సోదరుడు అజయ్ రమేష్ కూడా ప్రాణాలో కోల్పోయారు. బుధవారం(జూన్18) డయ్యూలో అజయ్ అంత్యక్రియల్లో పాడే మోస్తూ రమేష్ విశ్వాస్ పాడే మోస్తూ విలపిస్తున్న దృశ్యాలకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.



బుధవారం జరిగిన అజయ్ విశ్వాస్ అంత్యక్రియాల్లో విమాన ప్రమాదం నుంచి బయటపడిన ఒకే ఒక్కడు రమేష్ విశ్వాస్ పాల్గొన్నాడు. ఈ ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోయిన వారిలో ఒకరు అజయ్ విశ్వాస్.. ఈ వీడియోలు రమేష్ ఇంకా కాలిన గాయాల నుంచి ఇంకా కోలుకోలేదు..అయినా అతని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సోదరుడు అంతిమయాత్రలో పాల్గొన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సోదరుడి పాడె మోస్తూ రోదిస్తూ కనిపించారు రమేష్ విశ్వాస్.

**విమాన ప్రమాద మృతులకు అంత్యక్రియలు..**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి డీఎన్ ఏ టెస్ట్ ద్వారా మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించారు అధికారులు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఇప్పటివరకు 190 మంది ప్రమాద బాధితులను గుర్తించారు. 159 మృతదేహాలను ఇప్పటికే కుటుంబాలకు అప్పగించామని అధికారులు బుధవారం తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ అంత్యక్రియలు సోమవారం పూర్తి రాష్ట్ర గౌరవాలతో మహారాష్ట్రలో జరిగాయి. మంగళవారం కెప్టెన్ సుమీత్ సభర్వాల్, సీనియర్ సిబ్బంది అపర్ణ మహాదిక్, మైథిలి పాటిల్ లకు వారి స్వస్థలాలైన ముంబై, రాయ్ గఢ్, గోరేగావ్ లలో అంత్యక్రియలు జరిగాయి. ఈ ప్రమాదంలో నే ప్రాణాలు కోల్పోయిన అజయ్ విశ్వాస్ అంత్యక్రియలు గోవాలో అజయ్ విశ్వాస్ అంత్యక్రియలు బుధవారం జరిగాయి. సోదరుడి అంత్యక్రియల్లో కాలిన గాయాలతోనే రమేష్ విశ్వాస్ పాల్గొన్న హృదయ విదారక దృశ్యాలు అందరిని కలిచివేశాయి.

# ఆ పని ఇంకా పూర్తి చేయలేదా? ఐతే మీ బ్యాంక్ లాకర్ సీజ్ అవ్వొచ్చు తెలుసా..!




**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి కాలంలో బ్యాంకులో లాకర్ కలిగి ఉండటం చాలా సర్వ సాధారణంగా మారిపోయింది. ఎందుకంటే విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులను ఇంట్లో ఉంచుకోవటం కంటే లాకర్లలో భద్రపరచుకోవటం సేఫ్ అని చాలా మంది భావిస్తున్నారు. అయితే లాకర్లకు సంబంధించిన నిబంధనలను రిజర్వు బ్యాంక్ మార్పు చేయగా దానికి సంబంధించి కొత్త అగ్రిమెంట్లను బ్యాంకులు తమ ఖాతాదారులతో తిరిగి సంతకాలు తీసుకుంటున్నాయి.

రిజర్వు బ్యాంక్ తీసుకొచ్చిన కొత్త రూల్స్ ప్రకారం ఖాతాదారులు తమ బ్యాంక్ లాకర్లకు సంబంధించిన కొత్త అగ్రిమెంట్లపై సంతకం చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికీ చాలా మంది దానిని పూర్తి చేయలేదని వెల్లడైంది. ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఖాతాదారులకు సంబంధించిన లాకర్లు సీజ్ అయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువును రిజర్వు బ్యాంక్ పలుమార్లు పొడిగించింది. కొత్త అగ్రిమెంట్లలో బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల లాకర్లో భద్రపరచిన వస్తువులకు సంబంధించి చట్టపరంగా ఎలా ముందుకెళ్లాలనే అంశాల్లో మార్పులు తీసుకొచ్చారు. లాకర్ల విషయంలో నిరంతరం వస్తున్న కంప్లెయింట్ల దృష్ట్యా రిజర్వు బ్యాంక్ లాకర్ పాలసీలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించింది. మార్పు చేసిన నిబంధనలు కస్టమర్లకు రక్షణను పెంచటంతో పాటు పారదర్శకత పెంపు, చట్టపరమైన సమస్యలను పరిష్కారానికి వెసులుబాట్లు కల్పించబడ్డాయి. కొత్త రూల్స్ ప్రకారం లాకర్‌లోని వస్తువులను భద్రపరచడం బ్యాంకు బాధ్యత. 2025 డిసెంబర్ నాటికి కొత్త లాకర్ అగ్రిమెంట్లపై ఖాతాదారులు సంతకం చేయకపోతే వారికి లాకర్ల యాక్సెస్ నిలిపివేయవచ్చు, అలాగే కొన్నిసార్లు బ్యాంక్ సదరు వ్యక్తికి సంబంధించిన లాకర్లను సీజ్ చేసే ప్రమాదం కూడా ఉంది. అందుకే కస్టమర్లు వెంటనే తమ లాకర్లు ఉన్న బ్యాంక్ శాఖలను సంప్రదించి దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. బ్యాంకులు ఈ సమాచారాన్ని ఈమెయిల్స్, ఫోన్ మెసేజెస్ ద్వారా అందిస్తూ వెంటనే స్పందించి అగ్రిమెంట్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచిస్తున్నాయి.

## టీమిండియాలోకి రీఎంట్రీ నా లక్ష్యం.. నన్ను నేను సెలక్ట్ చేసుకోలేను కదా: ఉమేశ్ యాదవ్

- భారత జట్టులోకి మళ్లీ రావాలని ఉమేశ్ యాదవ్ ఆకాంక్ష
- దేశవాళీ క్రికెట్‌లో రాణింపు ద్వారా చోటు దక్కించుకుంటానని వెల్లడి
- 2023 టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరం
- ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి, పోటీ క్రికెట్ ఆడతానన్న ఉమేశ్
- కొన్ని జరగాల్సినవి జరుగుతాయంటూ తన ప్రస్థానం గుర్తుచేసుకున్న పేసర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేశ్ యాదవ్ మరోసారి జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జట్టుకు దూరంగా ఉన్నప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో రాణించి, ఫిట్‌నెస్ నిరూపించుకుని తిరిగి భారత జట్టులో స్థానం సంపాదించేందుకు తీవ్రంగా శ్రమిస్తానని 37 ఏళ్ల ఉమేశ్ స్పష్టం చేశారు. ఉమేశ్ యాదవ్ చివరిసారిగా 2023లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు తరఫున ఆడారు. ఆ మ్యాచ్‌లో అతను 40 ఓవర్లు బౌలింగ్ చేసి 131 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు మాత్రమే తీశారు. ఆ తర్వాత పేలవ ఫామ్, గాయాలు, యువ బౌలర్ల రాకతో అతనికి జట్టులో అవకాశాలు తగ్గిపోయాయి.

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "టీమిండియాలో మళ్లీ చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. అయితే, నన్ను నేను ఎంపిక చేసుకోలేను కదా?" అంటూ ఉమేశ్ యాదవ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. "పోటీ క్రికెట్ ఆడి, పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను. నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, అసలు భారత జట్టుకు ఆడతానని ఊహించలేదు" అని తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. తాను సహజసిద్ధమైన ఫాస్ట్ బౌలర్‌నని, చిన్నప్పటి నుంచే వేగంగా బంతులు వేసేవాడినని ఉమేశ్ తెలిపారు. "నేనెప్పుడూ ఏ అకాడమీకి వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకోలేదు. అందుకే జాతీయ జట్టుకు ఆడతానని అనుకోలేదు. ఎవరో చెబితే నెమ్మదిగా వివిధ టోర్నీలలో ఆడాను. అలా క్రమంగా ఒక బొగ్గుగని కార్మికుడి కుమారుడైన నేను భారత్‌కు ఆడాను. కొన్ని జరగాల్సినవి జరుగుతాయని నేను నమ్ముతాను. ఫాస్ట్ బౌలర్లు సహజంగానే ఉంటారని నేను ఎప్పుడూ చెబుతుంటాను" అని ఉమేశ్ వివరించారు.

## ఆ రెండు స్థానాలపై సందిగ్ధత: ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్.. రవిశాస్త్రి ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. 2025–2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఇప్పటికే ఇరు జట్లు లీడ్స్ చేరుకొని తొలి టెస్ట్ గెలుపే లక్ష్యంగా ప్రాక్టీస్ లో చెమటోడుస్తున్నాయి. శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీ వేదికగా జరగనున్న ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మరోవైపు టీమిండియా పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంగతి పక్కన పెడితే ఈ మ్యాచ్ లో భారత్ ఎలాంటి ప్లేయింగ్ 11 తో బరిలోకి దిగుతుందో ఆసక్తికరంగా మారింది. భారత మాజీ కోచ్ రవిశాస్త్రి ఇంగ్లాండ్ తో టీమిండియా ఆడబోయే తన జట్టును ప్రకటించాడు. శాస్త్రి తన జట్టులో 5 గురు బ్యాటర్లు.. ఒక వికెట్ కీపర్.. ఇద్దరు ఆల్ రౌండర్లు.. ముగ్గురు స్పెషలిస్ట్ సీమర్లను ఎంచుకున్నాడు. ఓపెనర్లుగా జైశ్వాల్ తో పాటు రాహుల్ ను ఎంచుకున్నాడు. మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ కాకుండా సూపర్ ఫామ్ లో ఉన్న సాయి సుదర్శన్ కు ఛాన్స్ ఇచ్చాడు. కోహ్లీ స్థానంలో నాలుగో స్థానంలో గిల్ ఆడాల్సిందిగా సూచించాడు. 8 ఏళ్ళ తర్వాత భారత జట్టులోకి ఎంపికైన కరుణ్ నాయర్ ను ఐదో స్థానానికి ఎంపిక చేశాడు. వికెట్ కీపర్ గా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆరో స్థానంలో ఆడనున్నాడు. స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను సెలక్ట్ చేశాడు. ఎనిమిదో స్థానంలో శాస్త్రి ఎటూ తేల్చుకోలేకపోయాడు. శార్దూల్ ఠాకూర్, నితీష్ రెడ్డి మధ్య ఎంపిక కష్టతరమైనదని తెలిపాడు. ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో పాటు శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకుంటాను. అని చెప్పిన శాస్త్రి.. నితీష్ 12 నుంచి 14 ఓవర్లు బౌలింగ్ చేసినట్టయితే అతనికి ఛాన్స్ ఇస్తానని అన్నాడు. బౌలింగ్ అటాక్ విషయానికి వస్తే.. లీడ్స్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్లేయింగ్ ఎలెవన్‌లో ముగ్గురు పేసర్లు ఉండాలని శాస్త్రి చెప్పాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలను ఎంపిక చేశాడు. ఒకవేళ లీడ్స్‌లో వాతావరణం మేఘావృతంగా ఉంటే, మేనేజ్‌మెంట్ ప్రసిద్ కృష్ణ కంటే అర్ష్‌దీప్ సింగ్‌కు ఛాన్స్ ఇవ్వాలని తన అభిప్రాయాన్ని చెప్పాడు. 2007లో చివరిసారిగా టీమిండియా ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది.

## ఒకే గ్రూప్‌లో ఇండియా, పాకిస్థాన్.. 2026 మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఫ్యాన్స్ కు ఐసీసీ మరో గుడ్ న్యూస్ చెప్పింది. బుధవారం (జూన్ 18) 2026 మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇంగ్లాండ్ వేదికగా జరగనున్న వరల్డ్ కప్ జూన్ 12 నుండి జూలై 5 వరకు జరుగుతుంది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఫైనల్ జరుగుతుంది. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతుంది. మహిళా క్రికెట్ లో తొలిసారి తొలిసారిగా 12 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. దీంతో మహిళా ప్రపంచ కప్ చరిత్రలో ఇదే అతి పెద్ద ఎడిషన్ కాబోతుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూప్ లో ఆరు జట్లు ఉంటాయి. గ్రూప్ 1లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇండియా, పాకిస్థాన్ ఉన్నాయి. మరో రెండు జట్లు గ్లోబల్ క్వాలిఫైయర్ ఆడి అర్హత సాధిస్తాయి. గ్రూప్ 2లో ఇంగ్లాండ్, డిఫెండింగ్ ఛాంపియన్స్ న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్ ఉన్నాయి. మరో రెండు జట్లు గ్లోబల్ క్వాలిఫైయర్ ఆడి అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్ నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీ ఫైనల్ కు చేరుకుంటాయి. జూన్ 30, జూలై 2 తేదీలలో వరుసగా రెండు సెమీ ఫైనల్స్ జరుగుతాయి. ది ఓవల్ సెమీ ఫైనల్ కు ఆతిథ్యమిస్తుంది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14 న ఎడ్జ్ బాస్టన్ లో జరగనుంది. జూన్ 17 క్వాలిఫయర్ తో ,జూన్ 21 న సౌతాఫ్రికాతో, జూన్ 25 న క్వాలిఫయర్ తో, జూన్ 28 న ఆస్ట్రేలియాతో తలబడాల్సి ఉంది. ఎడ్జ్‌బాస్టన్, హాంప్‌షైర్ బౌల్, హెడింగ్లీ, ఓల్డ్ ట్రాఫోర్డ్, ది ఓవల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, లార్డ్స్‌లో మ్యాచ్ లు జరుగుతాయి. టోర్నీలో మొత్తం 33 మ్యాచ్ లు జరుగుతాయి. ఐపీఎల్ 2026 తర్వాత ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ కు ముందు భారత్ వేదికగా మెన్స్ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

## అవ్నీత్ కౌర్ మండుతున్న ఆరెంజ్ దుస్తులలో వేడిని పెంచింది



## వివాహంతో అఖిల్ కెరీర్ మారబోతుందా?



ఇటీవలే అక్కినేని వారసుడు అఖిల్ వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. బ్యాచ్లర్ లైఫ్ కి గుడ్ బై చెప్పేసాడు. మరి ధాంపత్య జీవితం అఖిల్ కెరీర్ ని మార్చే అవకాశం ఉందా? బ్యాచిలర్ లైఫ్ కంటే మ్యారీడ్ లైఫ్ అతడి వృత్తిగత జీవితాన్ని ట్రాక్ లో పెట్టే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి.

'అఖిల్' అనే చిత్రంతో హీరోగా లాంచ్ అయిన అఖిల్ కు తొలి చిత్రం తేడా కొట్టింది. అక్కినేని వారసుడు గ్రాండ్ గా లాంచ్ అయిన అంచనాలు అందుకోలేకపోయాడు. అటుపై నటించిన హలో యావరేజ్ గా ఆడింది. మిస్టర్ మజ్ను ఫ్లాప్ అయింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్ మాత్రం అఖిల్ ఫ్లాప్ ల బారి నుంచి బయట పడేసింది. ఆ సినిమా మంచి ఫలితాలే సాధించింది. కానీ అక్కినేని ఫ్యామిలీ రేంజ్ హిట్ కాదది.

దీంతో 'ఏంజెట్' కోసం అఖిల్ చాలా శ్రమపడ్డాడు. సిక్స్ ప్యాక్ లుక్...భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో చేసిన చిత్రమిది. కట్ చేస్తే అన్ని సినిమాల కంటే దారుణమైన ఫలితాన్ని అందించింది. ఇలా నటించిన ఐదు సినిమాల్లో రెండు మాత్రమే ఊరటనిచ్చాయి. ఇదంతా అఖిల్ పెళ్లికి ముందు జరిగింది. అంటే అఖిల్ కెరీర్ లో ఫస్ట్ ఇన్నింగ్స్ ఇలా ముగిసింది. సెకెండ్ ఇన్నింగ్స్ జైనబ్ రవ్జీ జీవితంలోకి రావడంతో మొద లైంది. జీవిత భాగస్వామి రాకతో కెరీర్ లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయంటారు. పాజిటివ్ కోణంలో చూస్తే జీవితం మరింత గొప్పగా ప్రశాంతంగా, సక్సెస్ ఫుల్ గా ఉంటుందని పెద్దలు చెప్పే మాట. ఆ ప్రకారం చూస్తే అఖిల్ ప్రోపెషనల్ కెరీర్ కి వివాహం కలిసి రావాలి. వివాహం అనంతరం రిలీజ్ అయ్యే తొలి సినిమా 'లెనిన్' . ప్రస్తుతం ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## గోల్డెన్ గ్లో: ఎ రేడియంట్ పోర్ట్రైయిట్ ఆఫ్ గాంభీర్యం



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com